

నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో సహాయక కేంద్రం

AKANDA BHOOMI    RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక



ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమే

సంపుటి : 03   సంచిక : 211   ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య   పేజీలు : 08,   గురువారం 11-09-2025   సెల్ : 9440912389, 9490315559   వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా.. సైన్యం చేతుల్లోకి పగ్గాలు..!

హిమాలయ దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది.

సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.



హిమాలయ దేశం నేపాల్‌లో రాజకీయ సంక్షోభం ముదురుతోంది. సోషల్ మీడియాపై నిషేధం ఎత్తివేసినప్పటికీ.. నేపాల్ లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో ప్రధాని పదవికి మిగతా 2లో

## 'భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి.

భారత వలసదారులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ జసింటా నంపిజిన్‌పా ప్రైస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు.




భారత వలసదారులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ జసింటా నంపిజిన్‌పా ప్రైస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవన వ్యయాలకు మిగతా 2లో

## అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం'



- అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి,. కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు మండిపోతున్నారని స్పష్టం చేశారు.
- 'రైతులకు ఉపయోగపడే ఒక మంచి పని కూడా చంద్రబాబు చేయలేదు. మిగతా 2లో

## ఎక్కడా యూరియా సమస్య లేదు..

# అంతా వైసీపీ రాజకీయమే!

రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నాం.. ఎక్కడా యూరియా సమస్య లేదు.. వైసీపీ కావాలని రాజకీయం చేస్తోంది..అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని తెలిపారు.

సీఎం చంద్రబాబు చొరవ వలన, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వలన అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో రాష్ట్రానికి రానుంది అన్నారు.

రబీకి కేంద్రం 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు.

రూ.130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు విత్తనాలు రాయితీతో అందించాం అన్నారు.

**ఏపీకి మరో 2 రోజుల్లో 50 వేల టన్నుల యూరియా**

**వైసీపీ ఉచిత పంటల భీమా పేరుతో మోసం చేసింది**

**వైసీపీ హయాంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడ్డారు.**



రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నాం.. ఎక్కడా యూరియా సమస్య లేదు.. వైసీపీ కావాలని రాజకీయం చేస్తోంది.. మిగతా 2లో

## ప్రజలు మోసపోవడం

# ఇక ఆగిపోతుంది




- సాక్షి పత్రిక కథనంపై టీడీపీ నేత పర్చూరి అశోక్ బాబు తీవ్ర ఆగ్రహం
- చంద్రబాబు హయాంలోనే 11 కొత్త మెడికల్ కాలేజీలు వచ్చాయని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం నిధులు ఖర్చు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శ

ఏపీ

## కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి

# తరఫున ముందుకు తీసుకెళ్తాం

వెనక్కి తగ్గే ముచ్చటే లేదు.. కల్వకుంట్ల కవిత హాట్ కామెంట్స్ మాజీ సీఎం కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు.



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరు. మిగతా 2లో

# చుక్క నీరు తేలేదు!

మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: రేవంత్ రెడ్డి

ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన

నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి

గత పాలకులు పదేళ్లు హైదరాబాద్ ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు

గోదావరి జలాలు నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు నమ్మించారు: రేవంత్

గోదావరి రెండు, మూడో దశ పథకానికి శంకుస్థాపన

16 రిజర్వాయర్లతో పాటు ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభం

'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్లలో కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు కూడా హైదరాబాద్‌కు తరలించలేదు.

గత పాలకులు నగర ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు.

కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారు

**లోకల్ సెంటిమెంట్ గౌరవించండి**

**కాంగ్రెస్ హయాంలోనే నగరానికి కృష్ణా, గోదావరి జలాలు**

**ప్రస్తుతం ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలు తరలిస్తున్నాం**

**తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల కడతాం**

**సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతాం**



హైదరాబాద్: 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్లలో కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు కూడా హైదరాబాద్‌కు తరలించలేదు. గత పాలకులు నగర ప్రజల దాహార్తిని పట్టించుకోలేదు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారు. నెత్తి మీద నీళ్లు చల్లుకున్నంత మిగతా 2లో

## కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు



- బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు మండిపడ్డారు.
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు.
- తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు.

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మిగతా 2లో

## నీకోబార్ దీవుల ప్రాజెక్టు గిరిజనుల హక్కుల్ని తుంగలో తొక్కేస్తుంది




- గ్రేట్ నికోబార్ దీవుల ప్రాజెక్టు గిరిజనుల హక్కుల్ని తుంగలో తొక్కేస్తుందని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు

న్యూఢిల్లీ : గ్రేట్ నికోబార్ దీవుల ప్రాజెక్టు గిరిజనుల హక్కుల్ని తుంగలో తొక్కేస్తుందని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల నికోబార్ ప్రజలు అన్యాయానికి గురవుతారని, ఈ ప్రాజెక్టుతో సున్నితమైన మిగతా 2లో

## వైకాపా నేతలకు అభివృద్ధికి..

# అమ్మకానికి తేడా తెలియదు

**మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ చేసిందేమిటి?**

వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన మంత్రి కొల్లు రవీంద్ర

జగన్ హయాంలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని ఆరోపణ

పీపీపీ పద్ధతిలో కాలేజీల అభివృద్ధిలో తప్పేమీ లేదని స్పష్టీకరణ

మెడికల్ కాలేజీల అంశంపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు సవాల్

కూటమి ప్రభుత్వం వచ్చాకే కాలేజీ పనులు పూర్తయ్యాయని వెల్లడి



విజయవాడ: మెడికల్ కాలేజీలపై వైకాపా నేతల వ్యాఖ్యలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. మిగతా 2లో

## అప్పటిదాకా మీకు

# నడ్డా నెంబర్ గుర్తుకు రాలేదా?

**రైతుల కష్టాలు పగవాడికి కూడా రాకూడదు**

రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి అరిష్టం అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు.



కృష్ణా జిల్లా: రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి అరిష్టం అని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం మిగతా 2లో

## నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా.. సైన్యం చేతుల్లోకి పగ్గాలు..!

కేపీ శర్మ ఓలీ రాజీనామా చేశారు. దాంతో ఆ దేశ పగ్గాలు సైన్యం చేతుల్లోకి వెళ్లనున్నాయని తెలుస్తోంది.దీనికి ముందు ప్రధాని కేపీ శర్మ ఓలీ నేపాల్ ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో మాట్లాడారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్లిష్ట పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు, ప్రధాని నివాసం నుంచి సురక్షితంగా వెళ్లిపోయేందుకు మిలిటరీ సహాయం కావాలని ఆయన అడిగినట్లు పేర్కొన్నాయి. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని ఓలీకి ఆర్మీ చీఫ్ సూచించినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణలను సైన్యం అదుపులోకి తీసుకువస్తుందని పేర్కొన్నట్లు సమాచారం. ఓలీ రాజీనామా చేస్తే.. మిలిటరీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ తరుణంలోనే రాజీనామా ప్రకటన వెలువడింది.

## ‘భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి.

భారత వలసదారులే కారణమని నిందిస్తూ ‘సెంటర్ రైట్ లిబరల్ పార్టీ’ కి చెందిన సెనెటర్ జసింటా ప్రైస్ విమర్శలు చేశారు.ఆస్ట్రేలియాలో గత కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జసింటా చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ప్రధాని ఆల్బనీస్‌కు చెందిన ‘ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ’ పైనా ఆమె విమర్శలు చేశారు. ‘ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చు’ అని ప్రైస్ వ్యాఖ్యానించారు.సెనెటర్ ప్రైస్ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

తెలంగాణ భాజపా చీఫ్ రామచందర్‌రావు మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీని తాజాగా ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు వెల్లడించారు. 22 మందితో కూడిన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఏడు మోర్చాలకు రాష్ట్ర అధ్యక్షులను ప్రకటించారు. మహిళా మోర్చా అధ్యక్షురాలిగా శిల్పారెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడిగా గణేష్, బిసి మోర్చా అధ్యక్షుడిగా ఆనంద్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా లక్ష్మీ నర్సయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా రవి నాయక్‌లను నియమించారు.

## నికోబార్ దీవుల ప్రాజెక్టు గిరిజనుల హక్కుల్ని తుంగలో తొక్కేస్తుంది

పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ ద హిందూ ఆంగ్ల పత్రికలో రాసిన ఆర్టిల్‌ను రాహుల్‌గాంధీ సోషల్‌మీడియాలో షేర్ చేశారు. భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఎనర్జీ ప్లాంట్, టౌన్‌షిప్, సమగ్ర అభివృద్ధి వంటి లక్ష్యాలతో ఈ ప్రాజెక్టుని నిర్మించనుంది. అయితే ఈ ప్రాజెక్టు చేపట్టడం ఒక దుస్సాహసం. గిరిజన హక్కుల్ని తుంగలో తొక్కడం, చట్టపరమైన, చర్చా ప్రక్రియలను అపహాస్యం చేయడమే అని రాహుల్‌గాంధీ ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాగా, సోనియాగాంధీ హిందూలో రాసిన ఆర్టికల్‌లో ఈ ప్రాజెక్టు వల్ల నికోబార్ ప్రజలకు, సున్నితమైన పర్యావరణ వ్యవస్థకు జరిగే అన్యాయాన్ని ఆమె ఎత్తిచూపారు.

## ప్రజలు మోసపోవడం ఇక ఆగిపోతుంది

రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై వస్తున్న ఆరోపణలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండించింది. 15 ఏళ్లలో చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదంటూ సాక్షి పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అవాస్తవమని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మండిపడ్డారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల స్థాపన, వాటికి చేసిన వ్యయంపై బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.చంద్రబాబు హయాంలోనే వైద్యరంగానికి పటిష్టమైన పునాదులు పడ్డాయని అశోక్ బాబు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయని, 2014-19 మధ్య కాలంలోనే 6 ప్రైవేట్, 5 ప్రభుత్వ రంగంలో కలిపి మొత్తం 11 కొత్త కాలేజీలు ప్రారంభమయ్యాయని ఆయన వివరించారు. “మెడికల్ కాలేజీ అంటే కేవలం బోర్డు తగిలించడం కాదు. దానికి అనుబంధంగా ఆసుపత్రులు, పడకలు, ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతులు కల్పించాలి. ఈ కనీస అవగాహన కూడా వైసీపీ నేతలకు లేదు,” అని ఆయన ఎద్దేవా చేశారు.

## అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం’

తాడేపల్లి: అన్నదాతల ఆగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు వైఎస్సార్‌సీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి,. కూటమి ప్రభుత్వంపై అన్నదాతలు మండిపోతున్నారని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి మాట్లాడిన లేళ్ల అప్పిరెడ్డి.. ‘రైతులకు ఉపయోగపడే ఒక మంచి పని కూడా చంద్రబాబు చేయలేదు. సమాజానికి అన్నం పెట్టే రైతన్న సంతోషంగా లేడు. రైతులు ఉసురు తగిలిన ప్రభుత్వాలు ఉండవు. కూటమి ప్రభుత్వం కుట్రలు, నోటీసులు రైతన్నలను ఆపలేవు. కూటమి ప్రభుత్వ సమీక్షలు ఎవరి ప్రయోజనాల కోసం?, లక్షలాది మంది రైతన్నలు రోడ్డెక్కారు. టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా అమ్ముకుంటున్నారు. అన్నదాత పోరు సక్సెస్ అయింది. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే. రాష్ట్రంలో 74 ప్రాంతాల్లో చేసిన నిరసన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. చంద్రబాబు రైతు వ్యతిరేకి. ఆయనకు రైతులంటే ఎప్పుడూ చిన్నచూపే. అందుకే వ్యవసాయం దండుగ అని నిస్సిగ్గుగా మాట్లాడారు. రోడ్డు మీదకు వస్తే రైతుల కష్టాలు కనడతాయి నిజంగా రైతులకు కష్టాలు లేకపోతే కేంద్రంతో ఎందుకు మాట్లాడలేదు?, 4 సార్లు సీఎం అని చెప్పుకునే చంద్రబాబు ఏనాడైనా రైతుల మేలు కోసం పని చేశారా?, ఈ 15 నెలుగా రాష్ట్రంలో ఏ పంట సాగు చేసిన రైతయినా ప్రశాంతంగా ఉన్నాడా?, చంద్రబాబు వలన రైతులకు రూపాయి ప్రయోజనం కూడా లేదు. గంటల తరపడి యూరియా కోసం నిత్యం క్యూలో నిలపడుతున్నా చంద్రబాబుకు కనపడటం లేదు. రైతులు ఏడ్చిన రాజ్యాలు ఏనాడూ నిలపడలేదు. ఇది చరిత్ర చెప్తున్న వాస్తవం. కూటమి ప్రభుత్వం రైతుల ఆగ్రహంలో కొట్టుకుపోక తప్పదు. వైఎస్సార్ సీపీ నిరసనల ప్రకటన తర్వాతనే చంద్రబాబు హడావుడి చేస్తున్నారు. యూరియా మొత్తం టీడీపీ నేతలు బ్లాక్ మార్కెట్ కి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో సహాయక కేంద్రం

నేపాల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో పలువురు తెలంగాణవాసులు అక్కడ చిక్కుకుపోవడంతో, వారికి సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సహాయ కేంద్రం బాధ్యతలను ముగ్గురు అధికారుల బృందానికి అప్పగించింది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం తెలిపింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మాండ్‌లోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది.నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ వాసులు చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చు. వందన, రెసిడెంట్ కమిషనర్, ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ ०91 9871999044, రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ ०91 9643723157, హెచ్ చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి ०91 9949351270.

## ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమే

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదాయ వనరుగా ఉన్న మద్యం అమ్మకాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలనే చర్చ చాలాకాలంగా జరుగుతోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు చేపట్టి శ్లాబులను కుదించిన విషయం తెలిసిందే. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి మధ్యతరగతి జీవులకు ఊరట లభిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ క్రమంలోనే మద్యంను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్న డిమాండ్ పై మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. ఆ విషయం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయమేనని స్పష్టం చేశారు. మద్యాన్ని జీఎస్టీ పరిధిలోకి చేర్చాలా వద్దా అనే విషయంపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో తాను స్పందించేందుకు ఏమీలేదని తేల్చిచెప్పారు.ప్రస్తుత చట్టాల ప్రకారం.. మద్యం తయారీ, అమ్మకాలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకే ఉంది. మద్యం తయారీపై ఎక్సైజ్ సుంకం విధించడం, మద్యం అమ్మకాలపై వ్యాట్ ద్వారా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే మద్యం తయారీ, అమ్మకం ప్రభుత్వాలకు కీలక ఆదాయ వనరుగా మారింది. ఈ నేపథ్యంలో మద్యంను జీఎస్టీ పరిధిలోకి చేర్చితే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అందుకే ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరిస్తున్నాయి.

# చుక్క నీరు తేలేదు!

మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవు..’ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.గోదావరి రెండు, మూడో దశ తాగునీటి సరఫరా, మూసీ నది పునరుజ్జీవం పథకాలకు గండిపేట వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

నిజాం దూరదృష్టి వల్లే నగరానికి తాగునీళ్లు

‘శ్రీపాద ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలను హైదరాబాద్‌కు తరలిస్తున్నాం. కానీ ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి సీఎం వైఎస్సార్ చొరవతోనే కృష్ణా, గోదావరి జలాలు హైదరాబాద్‌కు వచ్చాయి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరోసారి గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడింది. వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతోందంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టే కారణం. నగరానికి ప్రతి ఏటా 3 శాతం చొప్పున వలసలు పెరుగుతున్నాయి. జనాభా కోటిన్నర దాటడంతో అందుకు తగ్గట్టుగా భవిష్యత్తు ప్రణాళికలు అవసరం..’ అని సీఎం పేర్కొన్నారు.

‘తుమ్మిడిహెట్టి’పై మహారాష్ట్రను ఒప్పిస్తాం

‘గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత%-%చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తాం. దివంగత వైఎస్సార్ తుమ్మిడిహెట్టి వద్దే దీనిని ప్రారంభించారు. అయితే గత బీఆర్ఎస్ పాలకులు కాసుల కక్కుర్తితో తలను తొలగించి చేవెళ్ల, తాండూరు, పరిగికి సాగునీరు అందకుండా చేశారు. త్వరలో ఈ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర సీఎంను కలిసి చర్చించి ఒప్పిస్తాం..’ అని రేవంత్ చెప్పారు.

మూసీ ప్రక్షాళన చేసి తీరతాం..

‘మూసీ మురికికూపంగా మారి విషం చిమ్ముతోంది. ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో నీరు తాగితే పశువులే కాదు, మనుషుల ప్రాణాలు సైతం పోతున్నాయి. పుట్టబోయే బిడ్డలు కూడా అంగవైకల్యంతో పుడుతున్నారు. నల్లగొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు ఎలాగైనా సరే మూసీని పునరుజ్జీవింపజేయాలని స్థానికులు కోరారు. వారికిచ్చిన మాట ప్రకారం మూసీ ప్రక్షాళన చేసి తీరతాం. గోదావరి జలాల తరలింపు ద్వారా జంట నగరాల తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా మూసీ కాలుష్యాన్ని నివారించడం ద్వారా ఆ సమస్య నుంచి నల్లగొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తాం. ఫ్యాక్టరీల కాలుష్యం మూసీలో కలవకుండా నియంత్రిస్తాం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది. హైదరాబాద్‌ను సుందర నగరంగా తీర్చిదిద్దుతాం..’ అని ముఖ్యమంత్రి అన్నారు.

డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ విడుదల

‘వందేళ్లకు సరిపడా ప్రణాళికతో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసి తెలంగాణ సమాజానికి అంకితం ఇవ్వబోతున్నాం. గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రాజెక్టు కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. మహానగరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలి. ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసిరావాలి..’ అని సీఎం పిలుపునిచ్చారు.

నియో పొలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభం

కోకాపేట వద్ద నియో పొలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సీఎం ప్రారంభించారు. అదేవిధంగా గండిపేట వద్ద హైదరాబాద్ జలమండలి ఆధ్వర్యంలో నిర్మించిన 16 రిజర్వాయర్లను కూడా ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమవడంతో పాటు, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా ఉస్మాన్ సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు.వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారని ఆయన గుర్తుచేశారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం పీజేఆర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్మరించుకున్నారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు.

## ఎక్కడా యూరియా సమస్య లేదు.. అంతా వైసీపీ రాజకీయమే!

అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడ్డారు... కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని తెలిపారు. సీఎం చంద్రబాబు చొరవ వలన, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వలన అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజుల్లో రాష్ట్రానికి రానుంది అన్నారు. రబీకి కేంద్రం 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. రూ.130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు విత్తనాలు రాయితీతో అందించాం అన్నారు.వైసీపీ ఉచిత పంటల భీమా పేరుతో మోసం చేసింది - మా ప్రభుత్వం రైతులకు సమయానికి పరిహారం అందిస్తోంది అని వెల్లడించారు. ఉల్లికి క్వింటాకు వైసీపీ రూ.770 మాత్రమే ప్రకటిస్తే, కూటమి ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర ప్రక టించి, అదే ధరకు కొనుగోలు చేస్తోంద అన్నారు. టొమాటో, మామిడి, మిర్చి, కోకో, పొగాకు ధరలు పడిపోతే - మా ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. పశు భీమా పరిహారం రూ.37,500 నుండి రూ.50,000కి పెం చి రైతులపై భారాన్ని తగ్గించాం. మత్స్యకారుల భృతి రూ.10,000 నుండి రూ.20,000లకు పెంచి 1.21 లక్షల కుటుంబాలకు 242.8 కోట్లు చెల్లించాం.ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 సబ్సిడీ రేటుతో విద్యుత్ అందిస్తున్నాం... అని ఆయన పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్, ఆయిల్ పామ్ సాగులో రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్‌గా మార్చాం.అన్నదాత సుఖీభవ పథకంలో 46.86 లక్షల మంది రైతులకు రూ.3,174 కోట్లు చెల్లించాం అని మంత్రి వివరించారురాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. వైసీపీ హయాంలోనే రైతులు యూరియా కోసం అవస్థలు పడ్డారని.. కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా కొరతకు తెరదించిందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం యూరియా సరఫరా చేయకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతోందని వైసీపీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. సొంత మీడియా, సోషల్ మీడియాల్లో విస్తృతంగా కథనాలు వండివారుస్తుండటంతో.. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఈ వార్తలపై స్పందించారు. మీడియా సమావేశం మాట్లాడుతూ.. వైసీపీ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపడేశారు. వైసీపీ హయాంలోనే రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడ్డారని.. కూటమి ప్రభుత్వం ముందుగానే యూరియా సరఫరా చేసి కొరతకు తెరదించిందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు చొరవ చూపి కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడటం వల్ల మరో రెండు రోజుల్లో రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని పేర్కొన్నారు.యూరియా కొరతపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా యూరియా సమస్య లేదని.. వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. రబీకి కేంద్రం 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు విత్తనాలు రాయితీతో అందించిందని పేర్కొన్నారు. వైసీపీనే ఉచిత పంటల బీమా పేరుతో అన్నదాతలను దగా చేసిందని.. మా ప్రభుత్వం రైతులకు సమయానికి పరిహారం అందిస్తోందని అన్నారు.క్వింటా ఉల్లికి గత వైసీపీ సర్కార్ కేవలం రూ.770 మాత్రమే ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.1200 మద్దతు ధర ప్రకటించడమే గాక.. అదే ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 ల సబ్సిడీ రేటుతో విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

## కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తాం

సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉప రాష్ట్రపతిగా ఎన్నికైతే ఆ పదవికి వన్నె తెస్తారు’ అని కవిత అన్నారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతి గా గెలవాలని కోరుకుంటున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.అనేక ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలిపిన అభ్యర్థి గెలవాలని కోరుకోవడం సానుకూల ప్రాంతీయ వాదం అవుతుందన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ బిడ్డకు అవకాశం వచ్చిందని, సుదర్శన్ రెడ్డి గెలిస్తే వైస్ ప్రెసిడెంట్ పదవికి వన్నెతెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవాళ జూబ్లీహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో మాట్లాడిన కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాగృతిలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలను చూస్తున్నారు. మేమంతా అంతర్గతంగా చర్చించుకున్నాం. తెలంగాణలో ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యంతో అడుగు వేయాలనే ఆలోచనలో ఉన్నామని చెప్పారు. అయితే ఇవాళ జరుగుతున్న ఉప రాష్ట్రపతి పోలింగ్ కు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉన్న నేపథ్యంలో కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఇంట్రెస్టింగ్ గా మారాయి.

కేసీఆర్ చేయలేని పనులే టార్గెట్!:

సాధించుకున్న భౌగోళిక తెలంగాణలో సామాజిక తెలంగాణ సాధించే వరకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు విశ్రమించరని చెప్పారు. అన్ని వర్గాలకు అవకాశం, స్వేచ్ఛ, సంపద వచ్చేలా తెలంగాణ జాగృతి కృషి చేస్తామన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం సామాజిక తెలంగాణ కోసం లెఫ్ట్ టు రైట్ ప్రతి ఒక్కరిని కలుస్తామని, మేధావులు కవులు, రచయితల అభిప్రాయాలు తీసుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్ హయాంలో చేయకుండా మిలిగిపోయిన పనులను ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంలో అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. మూడోసారి కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఉంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని తాను నమ్ముతున్నాన్నారు. దురదృష్టవశాత్తు ఆ అవకాశం కేసీఆర్ కు రాలేదు. సామాజిక తెలంగాణ ఎజెండాను తెలంగాణ జాగృతి తీసుకుంటుందన్నారు. ఇవాళ కవికు మరణం ఉండదని కవి మరణిస్తే ధృవతారగా అనంతకాలంగా వెలుగొందుతారన్నారు .గోదావరి ఫేజ్-2,3 పనులలో అంచనాలు పెంచడం ద్వారా మెఘా కృష్ణారెడ్డి మరిన్ని మేడలు కట్టుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇది రేవంత్ రెడ్డి ఇంటి సొమ్ము కాదని రాష్ట్ర ప్రజల సొమ్ము అన్నారు. అంచనాలు ఎందుకు పెరిగాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేస్తోందని మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు.బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కులాల నాయకులతో ఆమె భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ఇంత వరకు తెలంగాణ బీసీల రిజర్వేషన్ల అంశాన్ని ఎందుకు పార్లమెంట్ లో ప్రస్తావించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కామెంట్ చేశారు.

## వైకాపా నేతలకు అభివృద్ధికి.. అమ్మకానికి తేడా తెలియదు

అభివృద్ధికి, అమ్మకానికి తేడా తెలియని వ్యక్తులు వైకాపా నాయకులని ఎద్దేవా చేశారు.జగన్ ఐదేళ్ల పాలనలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలను నమ్ముకున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.పీపీపీ పద్ధతితో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే మచిలీపట్నం మెడికల్ కాలేజీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేశామన్నారు. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో మచిలీపట్నం మెడికల్ కాలేజీ అభివృద్ధికి ముఖ్యమంత్రిగా జగన్ చేసిందేమిటి?” అని రాష్ట్ర ఆదాయం, పన్నుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధికి, ఆస్తుల అమ్మకానికి మధ్య తేడా తెలియని స్థితిలో వైసీపీ నేతలు ఉన్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మచిలీపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీలపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు.గత ప్రభుత్వ హయాంలో జగన్ వైద్య విద్య రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మచిలీపట్నం మెడికల్ కాలేజీకి సంబంధించిన మిగిలిన పనులను పూర్తి చేశామని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, దానిపై కూడా వైసీపీ నేతలు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. “పీపీపీ పద్ధతిలో కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటి?” అని ఆయన నిలదీశారు.అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. తమ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందని తెలిపారు. మెడికల్ కాలేజీల అంశంపై వాస్తవాలతో చర్చించేందుకు వైసీపీ నేతలు సిద్ధంగా ఉన్నారా? అంటూ మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

పరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని అభ్యర్థుల ఫిర్యాదులపై విచారణ జరిపిన హైకోర్టు, జనరల్ మెరిట్ లిస్ట్‌ను రద్దు చేస్తూ ఎనిమిది నెలల్లో రివాల్యుయేషన్ పూర్తి చేయాలని టీఎస్‌పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది.ఆ గడువులో రీవాల్యుయేషన్ సాధ్యం కాకపోతే కొత్తగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీ యాంశంగా మారింది.మాజీ మంత్రి హరీష్ రావు ఈ తీర్పుపై స్పందిస్తూ, “హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు” అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆయన విమర్శించారు. తొందరపాటు నిర్ణయాలు, లోపభూయిష్టమైన మూల్యాంకనం వల్ల విద్యార్థులు, నిరుద్యోగులు నష్టపోతున్నారని అన్నారు. పరీక్షలు నిర్వహించడం అంటే చిల్లర రాజకీయాలు కాదు, అది యువత జీవితాలతో ముడిపడిన విషయం అని వ్యాఖ్యానించారు.

## అప్పటిదాకా మీకు నడ్డా నెంబర్ గుర్తుకు రాలేదా?

పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. రైతుల కష్టాలు పగవాడికి కూడా రాకూడదనట్లుగా ఉన్నాయన్న పేర్ని నాని.. రైతుకు విత్తనం, ఎరువులు, గిట్టుబాటు ధరలు దక్కడం లేదన్నారు. “కూటమి ప్రభుత్వంలో రైతు కంట కన్నీరు ఆగటం లేదు. మోదీ త్వరగా జమిలీ ఎన్నికలు పెడితే కానీ ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోయేలా లేదు. చంద్రబాబు నాది నలభై ఏళ్ల అనుభవం.. నాకన్నా పోటుగాడు లేడంటాడు. జగన్ నిరసనలకు పిలుపునిచ్చే వరకు చంద్రబాబు స్పందించలేదు. వ్యవసాయ శాఖ మంత్రి అన్నీ బాగానే ఉన్నాయంటారు. రైతులు యూరియా దాచుకున్నారని మొన్న అన్నాడు. రైతులు మూడుసార్లకు కలిపి ఒకేసారి 75 కేజీలు యూరియా తీసుకుని దాచుకున్నారు అని నిన్న అంటాడు. వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి బాధ్యత ఏమైంది?” అంటూ పేర్ని నాని ప్రశ్నించారు.“కనీసం రైతులకు ఎంత యూరియా అవసరమో తెలుసుకోండి. మా లెక్క ప్రకారం 100 నుంచి 125 కేజీల యూరియా అవసరం ఉంటుంది. మీ లెక్క ప్రకారమైనా 75 కేజీలు ముందే తెచ్చుకోవటం తెలియదా?. యూరియా విషయంలో డ్రామాలు ఆడుతున్నారు. నడ్డాతో మాట్లాడేశారు.. యూరియా పార్సిల్ చేస్తున్నారు.. వచ్చేస్తుంది అన్నారు మోతమోగిస్తున్నారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్ నిరసన అనేంత వరకు నడ్డా నెంబర్ మీకు గుర్తుకు రాలేదా?. ఎరువులు తెప్పించుకోవాల్సింది మే, జూన్‌లో కదా..రైతులు రోడ్డెక్కి అల్లాడుతుంటే మీకు కళ్ళు పోయాయా?. రైతులు ఎండలో నిలబడలేక క్యూలైన్లలో చెప్పులు పెట్టి పడిగాపులు కాస్తుంటే వైఎస్సార్‌సీపీ వాళ్ళు గ్రాఫిక్స్ చేస్తున్నారంటున్నారు. ఎవరిని మోసం చేయాలని మీరు ఇదంతా చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ వాళ్లను రోడ్డెక్కనివ్వరు.. ధర్నాలు చేయనివ్వరు. కానీ రైతులకు యూరియా అందుతుందా?. వైఎస్సార్‌సీపీ వాళ్లను పోలీసులను పెట్టి కట్టడి చేసే బదులు.. ఏ ఇంట్లో యూరియా దాచుకున్నారో బయటకు తెచ్చేందుకు వాడొచ్చు కదారాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుంది. రైతు కష్టాలు చూపించటానికి ప్రజల దగ్గర ఉన్న ఫోన్లు చాలు. వైఎస్సార్‌సీపీ వాళ్లను, సోషల్ మీడియా వాళ్లను బొక్కలో వేయాలి అంటున్నారు.మీరు ఓట్ల కోసం వెళ్తే రైతులు, మిమ్మల్ని ఎందులో వేస్తారు?. ఈ రాష్ట్రంలో.. ఈ ప్రభుత్వం వల్ల ఎవరు సుఖంగా ఉన్నారు? కనీసం మీ పార్టీ నేతలైన సుఖంగా ఉన్నారా?. ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని కార్యకర్తలు అంటున్నారు. మంత్రులు దోచుకుంటున్నారు అని ఎమ్మెల్యేలు అంటున్నారు. మంత్రులను అడిగితే మాదేముంది బాబు, కొడుకులు దోచుకుంటున్నారు అంటున్నారు. ఎమ్మెల్యేలకు క్లాస్ పీకాడు అని మీ అనుకూల మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. మీకు మూటలు మూటలు డబ్బులు చందాలు ఇచ్చిన వాళ్లు కూడా ఏడుస్తున్నారుఈ ప్రభుత్వం మాది అని భావిస్తున్న రెండు కులాలు ఏడుస్తున్నారు. కమ్మలు, కాపులు కనీసం అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకటం లేదంటున్నారు. దేశ విదేశాలు తిరిగి చందాలు పోగేశారు. ఇప్పుడు వాళ్ల పొలాలేమో ఎమ్మెల్యేలు ఆక్రమించుకుంటున్నారు. ఇవాళ ఇంటి పన్ను మారాలన్నా కూడా టీడీపీ వార్డ్ ఇంచార్జ్‌కి 25 వేలు కప్పం కట్టాలి. బెజవాడలో పరిస్థితి ఎలా ఉందో మీకు చందాలు ఇచ్చినవాళ్లను అడిగితే చెప్తారు” అని పేర్ని నాని వ్యాఖ్యాదనించారు. పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఎన్‌డీఏ కూటమి ఎంపీలతో సమావేశంలో పలు అంశాలపై ప్రధాని మాట్లాడారు. “దేశవాళీ ఉత్పత్తులకు ఆదరణ పెరిగేలా చూడండి. స్వదేశీ మేళాను ఉద్యమస్థాయికి తీసుకెళ్లండి. విదేశాల అధిక టారిఫ్‌ల వంటి ప్రతికూలతలు, సవాళ్ల సమయంలో భారత్ స్వావలంబన ద్వారా తన శక్తిసామర్థ్యాలను మరింతగా సంతరించుకోవాల్సిన తరుణమిది. మేడిన్ ఇండియా ఉత్పత్తులను ప్రోత్సహించండి.

# గుర్తేడును మండల కేంద్రంగా ప్రకటించాలి



భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి "పోట్టిక సత్యనారాయణ" డిమాండ్

**సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధికి నోచుకోకుండా ఆమడ దూరంలో ఉన్న మారుమూల కొయ్యూరు మారేడుమిల్లి మండలాల్లో ఉన్న గ్రామపంచాయతీలను కలుపుతూ గుర్తేడు నూతన మండలాన్ని ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ డిమాండ్ చేశారు. పాడేరు, రంపచోడవరం ఐటీడీఏల పరిధిలో పరిధిలో ఉన్న మారేడుమిల్లి, కొయ్యూరు మండలాల్లో ఉన్న పాతకోట, గుర్తేడు, దారి గెడ్డ, చింతలపూడి, బొడ్డగండి, మటం భీమవరం గ్రామపంచాయతీలను గుర్తేడు కేంద్రంగా మండలాన్ని రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రకటించి వారి అభివృద్ధికి దోహత పడాలని కోరారు. పై రెండు మండలాల్లో ఉన్న ఈ పంచాయతీలు ప్రస్తుతం ఉన్న మండల కేంద్రానికి చేరుకోవాలంటే అనేక వ్యయ ప్రయాసలకు గురై వెళ్ళవలసిన దుస్థితి ఆదివాసి గిరిజనులకు ఏర్పడిందని ఆయన తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నప్పటికీ మారుమూల ప్రాంతంలో ఉన్న పంచాయతీలు అభివృద్ధికి నోచుకోకపోవడం తో ఆ పంచాయతీలు పరిస్థితి దయనీయంగా మారిందని తెలిపారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొత్తగా జిల్లాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అల్లూరి జిల్లాలో ఉన్న ఈ పంచాయతీలను మండల కేంద్రంగా ప్రకటిస్తే గిరిజనులకు ఎంతో మేలు చేయడమే కాకుండా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలా ఎన్నాళ్లు ఎన్నేళ్లు ఉండిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినప్పటికీ మారుమూల పంచాయతీలు అభివృద్ధి చిందే విషయంలో వెనుకంచే ఉంటున్నాయని ఆయన తెలిపారు. వీటికి ప్రధాన కారణం రాజకీయ నాయకులు అధికారులు మారుమూల గ్రామాల పై అంతగా దృష్టి సారించకపోవడమే ప్రధాన కారణమని భారత కమ్యూనిస్టు పార్టీ భావిస్తుందని అన్నారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పంచాయతీలు అభివృద్ధి చెందినట్లు ప్రాంతాల్లో ఉన్న అభివృద్ధి చెందాలంటే కొత్త మండలాలు ఏర్పాటు చేయడమే మార్గమని తెలిపారు. గుర్తేడును అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించి వారి అభివృద్ధి కోసం నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని పోట్టిక సత్యనారాయణ కోరారు ఈ కార్యక్రమంలో రంపచోడవరం సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ గిరిజనులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలు, నాన్ ట్రైబల్స్ విద్యుత్ మీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి" ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి

**రంపచోడవరం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కట్టడాలు, నాన్ ట్రైబల్స్‌కు అన్యాయంగా జారీ చేసిన విద్యుత్ మీటర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం మంగళవారం నాడు రంపచోడవరం వద్ద కలసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నాన్ ట్రైబల్స్ ఏజెన్సీ ప్రాంతంలో కట్టడాలు నిర్మించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ఇటీవల కూల్చివేసిన కొన్ని అక్రమ కట్టడాలకు ఇప్పటికీ విద్యుత్ మీటర్లు ఉండటం వలన తిరిగి గుడారాలు వేసి వ్యాపారం కొనసాగిస్తున్నారని ఇప్పటివరకు నాన్ ట్రైబల్స్ పేర్లపై జారీ చేసిన మీటర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇకపై కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని డిమాండ్ చేశారు అలాగే ఆయన మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లా మొత్తం ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని, ఇక్కడ 1/70 చట్టం, 1917 ఏజెన్సీ ట్రాక్స్ చట్టం, 1905 ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం, 1959 మరియు 1970 భూ బదలాయింపు నిషేధ చట్టాలు ఉన్నప్పటికీ



అధికారులు అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. ఏజెన్సీ చట్టాలను పట్టించుకోకపోవడం వలన నాన్ ట్రైబల్స్ విచ్చలవిడిగా వలసలు వచ్చి స్థిర నివాసాలు కట్టి, భూములను ఆక్రమించి, ఆదివాసులకు దక్కాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను దోచుకుంటున్నారు" %-% కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాలపై పలు కేసులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్‌టిఆర్ కోర్టులో దాఖలవుతున్నప్పటికీ, అధికారులు నిర్లక్ష్యం వహించడంతో నాన్ ట్రైబల్స్ తప్పుడు ఆధారాలు సృష్టించి కేసులు వాయిదా వేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇకపై ఇలాంటి నిర్లక్ష్యంపై నిరసనగా త్వరలోనే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్‌టిఆర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ప్రకటించారు. ఈ ముట్టడికి అన్ని పార్టీలు, ఆదివాసీ సంఘాలు ఏకమై రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఏజెన్సీ చట్టాలను పట్టించుకోని అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, కడబాల ఆదినారాయణ, కడబాల కాసులమ్మ, తీగల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు రికార్డుగా ప్రెస్ మీట్లు.. నేడు రికార్డుస్థాయిలో అబద్ధాలు : ప్రత్తిపాటి



జగన్ తీరు చూసి అబద్ధం.. అసత్యమే సిగ్గుపడుతున్నాయి

ఏ చట్టం ప్రకారం శిక్షించాలో జగనే నిర్ణయించుకోవాలి

**చిలకలూరిపేట సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అసెంబ్లీకి వస్తే తాను చేసిన దుర్మార్గాలు, అవినీతి బాగోతాన్ని చంద్రబాబు, కూటమిప్రభుత్వం ఆధారాలతో సహా ప్రజలకు బహిర్గతం చేస్తుందేమోనన్న భయంతోనే జగన్ ఆరుబయట అబద్ధాలు, అసత్యాలతో కాలక్షేపం చేస్తున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు రికార్డెడ్ ప్రెస్ మీట్లతో ప్రజల చెవిలో పూలు పెట్టిన వ్యక్తి.. నేడు రికార్డుస్థాయిలో అబద్ధాలు చెబుతూ, వారిని ఏమార్చే ప్రయత్నం చేస్తున్నాడు. సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ సభ ఊహించనిస్థాయిలో విజయవంతం కావడంతో జగన్ మైండ్ బ్లాంక్ అయింది. సభ ప్రారంభానికి ముందే ప్రెస్ మీట్ అంటూ మతిభ్రమించడంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడాడు. రైతులు, వ్యవసాయం గురించి రైతుల్ని బలితీసుకున్న జగన్ మాట్లాడుతుంటే భూమిని నమ్ముకున్నోళ్లంతా బోరుమంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములు, ప్రజల ఆస్తుల్ని అప్పనంగా కాజేసి , జగనన్న కాలనీలపేరుతో పేదల భూముల్ని తక్కువ ధరకు లాక్కొని తన పార్టీనేతల జేబులు నింపిన జగన్.. నేడు పరిశ్రమలకు భూములు ఇవ్వడాన్ని తప్పు పడుతున్నాడు. కాంక్రీట్ మధ్యలో కనిపిస్తున్న తుప్పుపట్టిన ఇనుపచువ్వల్ని చూసిన ప్రజలు.. నిజంగా జగన్ కట్టించిన మెడికల్ కాలేజీలు ఇవేనా అని నోరెళ్లబెట్టి చూస్తున్నారు.గతఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా, పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో తనవాళ్లే తనను దారుణంగా ఓడించినా బుద్ధిలేకుండా ఆ మాటలేమిటి... పనిచేస్తున్న ప్రభుత్వంపై ఈ నిందలేమిటని జగన్ ను ప్రజలు ఛీ కొడుతున్నారు.

**చెప్పుకోలేకపోవడం జగన్ తప్పే...**

ప్రజలకు, రాష్ట్రానికి మంచి చేశాననుకోవడం జగన్ పిచ్చితనం, గత ఎన్నికల ఫలితాల తర్వాత అక్కచెల్లెమ్మలు ఏమైపోయారు.. అన్నదమ్ములు ఏమైయారు.. సిద్ధం సభలకు వచ్చిన ప్రజలు ఏమయ్యారన్న జగన్ వ్యాఖ్యలు సానుభూతి డ్రామా అనుకోవాలా? తాను చేసింది ప్రజలకు చెప్పుకోలేకపోయానన్న జగన్ వ్యాఖ్యలు నిజమే.. బాబాయ్ హత్య.. ఆస్తికోసం తల్లిని...చెల్లిని కోర్టులకు లాగడం.. దళితులపై సాగించిన దమనకాండ.. బీసీలపై పాల్పడిన కుట్రలు.. మైనారిటీలే లక్ష్యంగా సాగించిన హింస ప్రజలకు చెప్పలేకపోవడం జగన్ .. వైసీపీ నేతల తప్పేగా ! అదేవిధంగా తాను చేసిన అవినీతి, దోపిడీ.. మద్యం, ఇసుక, భూ కుంభకోణాల గురించి ప్రజలకు వివరించకపోవడం జగన్ తప్పేగా?

**ఏ చట్టం ప్రకారం శిక్షించాలో జగనే చెప్పాలి**

ఐదేళ్లు రాష్ట్రాన్ని దోచేసి, ప్రజల్ని హింసించి, ప్రకృతి సంపద సహా సర్వం దోచేసిన తనను భారత న్యాయశాస్త్రంలోని ఏ చట్టం ప్రకారం శిక్షించాలో జగనే నిర్ణయించుకోవాలి. విషపూరిత మద్యంతో వేల కుటుంబాల్ని రోడ్లపాలుచేసి, వందలచావులకు కారకుడైన తనను భారత న్యాయశాస్త్రంలో ఏ శిక్షాస్మృతి ప్రకారం దండించాలో ఆయనే చెప్పాలి. నిత్యం చంద్రబాబు.. ప్రజల చావుల గురించి ఆలోచించే జగన్ ను ప్రపంచస్థాయి మానసిక వైద్యశాలలో చేర్పాలని ఆయన కుటుంబానికి విజ్ఞప్తి. జగన్ ను పట్టిపీడిస్తున్న అవినీతి పిశాచి.. అధికార పిచ్చి ఆయన్ని వదిలేవరకు నాలుగ్గోడలమధ్యే ఉంచితే ప్రజలకు, రాష్ట్రానికీ క్షేమం.అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో సూచించారు.

# సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్ జె డి కస్తూరి చేతులమీదుగా

ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారం పొందిన వరదా నాగేశ్వరరావు

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో హోటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ హాలులో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమా వేశాలు సంఘ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన సీనియర్ జర్నలిస్టు మరియు వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్నందుకుగాను ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆర్ జె డి కస్తూరి తెల్లా చేతులమీదుగా సన్మానం పొందడం జరిగింది. హోటల్ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్ లో జరిగిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమా వేశాలు సంఘ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షతన రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాల్లో 18 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ముగింపు సమావేశాలకు ఆమె ముఖ్య అతిథిగా కస్తూరి తెల్లా పాల్గొని ప్రసంగించారు. సమాచార శాఖ అధి కారిణి గా ఇంకా పది సంవత్సరాల సర్వీస్ ఉందని, జర్నలిస్టులతో కలిసి పనిచేసే సదావకాశంగా భావిస్తానన్నారు. జర్నలిస్టుల సంక్షేమా నికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఆ శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇళ్ల



స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందజేయాలనే సంకల్పంతో ఉన్నారన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నేషనల్ మీడియా ప్రతినిధులను ఆమె చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షులు సురేష్ శర్మ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్ యు జె (ఇండియా) నిరంతర పోరాటం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విస్తరించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) పాత్రికేయులకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ రంగాల్లో సామాజిక సేవ చేస్తున్న ప్రముఖులకు ఎన్ యు జె జీవిత సాఫల్య పురస్కారాలు అందజేయడం జరిగింది. పురస్కారాలు అందు కున్న వారిలో కోసూరి మాధవ కృష్ణ, తోట భవన్నారాయణ, సమ్మెట్ నాగమల్లేశ్వరరావు, డాక్టర్ సిహెచ్ దుర్గానాథ్, తాడి రంగారావు,



పెద్ది రాజులు, పారిశ్రామికవేత్త అశ్విన్, బాలగంగాధర్ తిలక్, శివ కేశవరావు, పాలవెల్లి మధు, సారంగపాణి అయ్యంగార్, జీవి రాజగోపాలరావు, చలసాని ఆంజనేయులు, వరద నాగేశ్వరరావు, సాయిబాబు తదితరులు ఉన్నారు. పలువురు మహిళా జర్నలిస్టుల ఉత్తమ సేవలకు గాను గౌరవ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షులు సురేష్ శర్మ పెన్ సంఘ నేతలు, బడే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, గరికి పాటి శివ, బద్దం సుమలత, కృష్ణాజిల్లా అధ్యక్షులు గడ్డిపాటి సుధీర్, అప్పికట్ల శ్రీనివాస్, బీడీ ఆర్ ప్రసాద్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, అన్నం శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.



# రత్నంపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనం భేష్.

పాఠశాల తనిఖీ చేసిన ఏంఈ ఓ రాంబాబు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పాఠశాల విద్యార్థులకు అభ్యసిస్తున్న విద్యతో పాటు మధ్యాహ్న భోజనం సంతృప్తి గా ఉందని విద్యార్థులు నేర్చిన విద్య పట్ల ఆసక్తి కనవర్చారని మండల విద్యాశాఖ అధికారి ఎల్. రాంబాబు అన్నారు. కొయ్యూరు మండలం రత్నంపేట ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను బుధవారం విద్యాశాఖాధికారి రాంబాబు తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు నేర్చిన పాఠ్యాంశాలను తరగతుల వారికి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువు నేర్చిన విద్య పట్ల ఎం ఈ ఓ విద్యార్థుల విద్యా సామర్థ్యాలు పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో పిల్లలకు తయారు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి పిల్లలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ సుధాకర్, ఎంఈ ఓ భోజనం చేసి భోజనాన్ని రుచి చూసి పిల్లలకు వడ్డించటంతో పాటు వారితో సహాబంతి భోజనం కలిసి చేశారు. పిల్లల నేర్చిన విద్యా పట్ల సభాస్ అంటూ అభినందించారు. వారితో రాగా యుక్తంగా గేయాలు నేర్పించిన సహోపాధ్యాయులు నూ కాలమ్మ ను అభినందించారు. ఎం ఈ ఓ తనిఖీ లో హెచ్ ఏం జాన్ సుధాకర్ పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సంకట హర చతుర్థి పూజలు.



**ఆలమూరు,సెప్టెంబర్ 10(అఖండ భూమి న్యూస్):** భాద్రపద సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం పెదపళ్ళ బాలగణపతి, చింతలూరు శ్రీలక్ష్మీ గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రాత: కాల అభిషేకాలు, గరిక అర్చనలు చేశారు. చింతలూరులో సంకట హర గణేష హోమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## చెరువుని తలపిస్తున్న బ్రిడ్జి పై మీరు



కాలవ గట్టుపై గల బ్రిడ్జిపై నిల్వ ఉన్న నీరు

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిగువ భాగమునగాల తాండవ కాలవ గట్టుపై గల బ్రిడ్జి మీద వర్షపు నీరు చెరువుని తలపించే విధంగా ఉండటంవల్ల ప్రయాణికులు కి ఇబ్బందికరంగా ఉందని నీరు పోవడానికి మార్గం లేకపోవడం వల్ల వర్షం నీరు బ్రిడ్జిపై నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది దీని వలన ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి బ్రిడ్జిపై నిలువ ఉన్న నీరుని తాండవకాలంలోకి వెళ్లే విధంగా చూడాలని ప్రజలు అబోతున్నారు

## పసుపులేటి గూడెంలో జరగబోయే అన్నసంతర్పణకు రూ.20 వేలు విరాళం ఇచ్చిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు,సెప్టెంబర్ 10(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు లోని పసుపులేటి గూడెంలో గణపతి నవరాత్రుల అనంతరం జరగబోయే అన్నసంతర్పణకు వినాయక చవితి ఉత్సవ కమిటీవారికి రూ. 20 వేలు విరాళం ఇచ్చిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మరియు డాక్టర్ చల్లా తనయుడు సుధీర్ కుమార్.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వారు చిన్నం కుమారి, చిన్నం జానకి,చిన్నం వాణి,చల్లా ప్రభ,పైడికొండల దుర్గప్రసాద్,పైడికొండల వెంకటేష్,ఆచంట నాగసాయి,టేకి శివ గణేష్, కొమ్మిశెట్టి, ఫృధ్వీరాజ్,కొమ్మిశెట్టి సుధీర్,పందిరి సందీప్,షేక్ ఆలీ,బాదంపూడి గణేష్,బాదంపూడి అంజి,మట్టా నాని,కసిపూడి రామకృష్ణ,షేక్ బున్నన,పాముల కుమార్ సాయి,పాముల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ సెప్టెంబర్ 10):** అనంతపురంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నేడు నిర్వహించనున్న "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" విజయోత్సవ కార్యక్రమానికి హాజరుకావడానికి అనంతపురానికి ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ వెళ్లారు. ఈ సందర్భంగా అనంతపురం అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి శాసనసభ్యురాలు శ్రీమతి బండారు శ్రావణి శ్రీమతి భూమా అఖిలప్రియ మరియు ఇతర ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో అందరూ కలిసి పని చేయాలనే సంకల్పాన్ని ఈ సమావేశం మరింత బలపరిచింది.

## కుంజంవీధి గ్రామంలో 'కర్మయోగి అభియాన్' గిరిజన అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం





**రంపచోడవరం, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రంప పంచాయితీ పరిధిలోని కుంజంవీధి గ్రామంలో కర్మయోగి అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎంపీపీ శ్రీమతి బందం శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీమతి పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ శ్రీమతి చెదల దేవి ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం గ్రామాల సమగ్ర అభివృద్ధి దిశగా గిరిజనులకు ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన ప్రాధాన్యక్రమంలోని పనులను ప్రజల సమిష్టి నిర్ణయం మేరకు అమలు చేయడం ద్వారా నిజమైన పురోగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గిరిజనుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఆదివాసి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల అంచనాలను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రతినిధులు ప్రత్యక్షంగా వచ్చి సమస్యలు తెలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## దసరా రాటా ప్రతిష్ట.



**జి.మాడుగుల, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దసరా నవరాత్రుల కోసం మండలంలో బుధవారం ముహూర్తపు రాటను ప్రతిష్టించారు. ఈనెల 22వ తారీకు నుండి అక్టోబర్ 2 వరకు శ్రీదేవి శరన్నవరాత్రుల దసరా ఉత్సవాల సందర్భంగా స్థానిక తహసీల్దార్ జంక్షన్ వద్ద దసరా పందిరి రాటను వేదమంత్రాలతో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు తో పాటు గ్రామ పెద్దలు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేటి నుండి దసరా ఉత్సవాల ఏర్పాట్లను ప్రారంభిస్తామని ఈ ఏడాది భారీ విద్యుత్ దీపాలంకరణ ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం భవానీలకు. అలాగే సాయంత్రం భవాని పీఠం వద్ద భజన కార్యక్రమం నిర్వహిస్తూ విజయదశమి రోజున గ్రామ పురవీధుల్లో అమ్మవారిని ఊరేగించి నిమజ్జన కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఏడాది ప్రత్యేకంగా కాళీమాత అమ్మవారి ప్రతిష్ట చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.

## కొయ్యూరు వ్యవసాయాధికారిగా రాజకుమార్ నియామకం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దైవిక కొయ్యూరు మండల నూతన వ్యవసాయాధికారి గా బి. రాజకుమార్ నియమితులైయ్యారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఏ ఓ భాను ప్రియాంక పాడేరు లో జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం నకు డిప్యూటేషన్ పై బదిలీ చేశారు . జిల్లా కార్యాలయం పాడేరులో టెక్నికల్ విభాగంలో ఏ ఓ గా పనిచేసే రాజకుమార్ ను కొయ్యూరు మండలం నూతన ఏ ఓ గా నియమిస్తూ జిల్లా జాయింట్ డైరక్టర్ అదేశాలు జారీ చేశారు.ఈ మేరకు బుదవారం నూతన ఏ ఓ రాజకుమార్ ఇక్కడ నియమితులైయినట్టు తెలియజేసారు. జిల్లాలోనే అతిపెద్ద విస్తీర్ణం కలిగిన (కొయ్యూరు )మండలం కావటంతో పరిపాలన సౌలభ్యం నేపథ్యంలో రాజకుమార్ ను ఇక్కడ నియమించినట్టు అధికార్లు తెలిపారు.

అఖండ భూమి

గురువారం 11-09-2025

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దర్శనపు శ్రీనివాసరావు

అభినందనలు తెలియజేసిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



**చిలకలూరిపేట సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు, బ్రాడీపేటలోని సింధూర హోటల్‌లో ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దర్శనపు శ్రీనివాసరావును సన్మానించారు. ఇటీవల ఆయన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన దర్శనపు శ్రీనివాసరావుకు రాష్ట్రస్థాయి పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చల్లగుల్ల సతీష్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి నగదు అపహరించిన దుండగులు



**సీతారామపురం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో నగదు విత్ డ్రా చేసి వెళుతున్న మహిళపై దుండగులు దాడి చేసి నగదు అపహరించిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది .సంగసానిపల్లికి చెందిన నీలి విజయమ్మ (44) అనే మహిళ ఇవాళ బ్యాంకులో రూ.13 వేలు డబ్బులు తీసుకొని లెక్క వేసుకుంటున్న సమయంలో ప్రక్కనే గుర్తు తెలియని వ్యక్తులు తీసుకుని బైకు పై పరారైనారని ఆమె స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ



**సీతారాంపురం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండలంలోని నెమలిదిని పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజన మెనూ అమలు తీరును పరిశీలించారు.పాఠశాలలో స్వయంగా ఆయనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండించి, ఆయన కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట యూనియన్ సభ్యుడికి ఆర్థిక సహాయం

రోడ్డు ప్రమాదానికి గురైన పాత్రికేయుడు రమేష్‌కి అండగా నిలిచిన తోటి జర్నలిస్టులు



**చిలకలూరిపేట సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఏపీయూడబ్ల్యూజే అనుబంధమైన ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట యూనియన్ సభ్యుడు, పాత్రికేయుడు కోర్నేపాటి రమేష్‌కి ప్రెస్ క్లబ్ తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రమేష్‌ను పరామర్శించి ఈ సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట యూనియన్ అధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు అడపా అశోక్ మాట్లాడుతూ, అనుకోని ప్రమాదాలకు గురైన పాత్రికేయ మిత్రులకు ఒకరికి ఒకరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే స్టేట్ మాజీ కౌన్సిల్ మెంబర్ షేక్ మస్తాన్ వలి, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రటరీ షేక్ దరియా వలి, ఉపాధ్యక్షులు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రటరీ సుందర్ బాబు, సయ్యద్ సిద్ధిక్ , నరసింహల శ్రీకాంత, వై.రవి కిరణ్, శివన్నారాయణ, మనోహర్, రావిపాటి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి హైటెక్ బస్ ట్రావెల్స్ ఏజెంట్స్ అండ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా భక్తులకు పుర ప్రజలకు భారీ అన్నదానం చేశారు,

5000 వేలమంది భక్తులకు, పుర ప్రజలకు, అన్నదానం,వితరణ







**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం బస్ స్టాండ్ ట్రావెల్స్ ఆఫీసుల సముఖంలో రాజమండ్రి హైటెక్ బస్ ట్రావెల్స్ ఏజెంట్స్ అండ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది, ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, యాల్ల ప్రదీప్, బయ్యప నేడి సూర్య భాయి, అనుశ్రీ, ( జనసేన నాయకులు,) పాల్గొని కార్యక్రమంనకు, విశిష్టతను చేకూర్చారు, ప్రెసిడెంట్ మురళి మాట్లాడుతూ మూడేళ్లగా గణపతి నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా జరిపిస్తున్నామని చెప్పారు, వచ్చే సంవత్సరం ఇంకా అద్భుతంగా జరిపించాలని ఆకాంక్షిస్తున్నాము. ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి గణేష్ మాట్లాడుతూ 5000 మందికి పైగా అన్నదానం వితరణ జరిపించామని తెలిపారు, ప్రెసిడెంట్ మురళి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, సెక్రెటరీ జి. నవీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, కే సాయి గణేష్, జాయింట్ సెక్రెటరీ మోహన్, ట్రెజరర్ ప్రసాద్, ఎన్ సతీష్ రాజు, కెవిఆర్ ప్రసాద్, కెవిఆర్ అనిల్, కెవిఆర్ సతీష్, సింధు తాతబ్బాయి, ఏపీ కార్గో బాబురావు, ఎస్బిఎస్ నాని, ఆరెంజ్ శేఖర్, జయంతి శ్రీను, బైక్ మెకానిక్ దుర్గ, నరేష్, రాకేష్, అనిల్, నాగేష్, సిరి ట్రావెల్స్ స్టాఫ్, ఎమ్మెస్సార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విశేష సేవలు అందించారు,

## మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలి

మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు

పారిశుధ్య పనుల నిర్వహణ పై ఆకస్మిక తనిఖీలు చేపట్టిన కమిషనర్





**చిలకలూరిపేట సెప్టెంబర్ 10( అఖండ భూమి న్యూస్):** పురపాలక సంఘం పరిధిలోని 1 వ డివిజన్ శానిటరీ కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరి బాబు బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీకి వెళ్ళారు, పారిశుధ్య కార్మికుల రోజు వారి హాజరు పట్టికను పరిశీలించారు విధులకు వచ్చిన కార్మికులు ఎక్కడ పని చేస్తున్నారో శానటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు వారి వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.అనంతరం డివిజన్ కు సంబంధించి మరమ్మతులకు గురైన వాహనాలు పుష్ కాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పీ.శ్రీహరిబాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని, పట్టణాభివృద్ధిలో శానిటేషన్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని గుర్తుచేశారు. స్వచ్ఛమైన పట్టణంగా నిలిపేందుకు వాహనాల సకాలంలో తరలింపు, సిబ్బందికీ విధినిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదే విధముగా మరమ్మతులకు గురైన వాహనాలను వెంటనే మరమ్మతులు చేయంచాలని సూచించారు.అలాగే పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వర్ష కాలంలో విష జ్వరాలు, వైరల్ ఫీవర్లు,ప్రబలకుండా పుర ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన శానిటేషన్ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇనస్పెక్టర్ రమణారావు మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# జీఎస్టీ తగ్గుదల పై రాజమండ్రిలో బీజేపీ సంబరాలు

ఈరోజు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి ఆధ్వర్యంలో జీఎస్టీ స్లాబ్స్ తగ్గించినందుకు జీఎస్టీ తగ్గుదల పై రాజమండ్రిలో బీజేపీ సంబరాలు నిర్వహించారు.







**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** జీఎస్టీనీ నాలుగు స్లాబ్ ల నుంచి రెండు స్లాబులకు తగ్గించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చిన ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ రాజమండ్రిలో బిజెపి ర్యాలీ నిర్వహించింది.తూర్పుగోదారి జిల్లా బీజేపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన కృతజ్ఞత ర్యాలీలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర బీజేపీ నేతలు పాల్గొన్నారు. క్వారీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం జంక్షన్లో బిజెపి నేతలు సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని మోడీ చిత్రపటానికి, పాలాభిషేకం, పూలాభిషేకం చేసి జీఎస్టీ తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జీఎస్టీ సింగిల్ డిజిట్ కు ప్రధాని మోడీ మార్చే అవకాశం కూడా లేకపోలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా జీఎస్టీ లో సంస్కరణలు తేవడం అద్భుతమైన విషయమని వీర్రాజు అన్నారు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15న ప్రధాని మోదీ ఇచ్చిన ప్రసంగంలో జిఎస్టి స్లాబుల్లో సమూల మార్పులు చేస్తామని ప్రకటించి అమలు చేసి అన్ని వర్గాల ప్రజలపై జిఎస్టి భారాన్ని తగ్గించారన్నారు. గతంలో ఉన్న నాలుగు స్లాబుల విధానాన్ని పూర్తిగా రద్దు పరచి రెండు స్లాబ్లు 5, 18 శాతం విధానాన్ని తీసుకువచ్చారన్నారు. సామాన్య ప్రజానికం వాడుకునే నిత్యవసర వస్తువులు, ఆహార, ఆరోగ్య ఉత్పత్తులపై పూర్తిగా జీఎస్టీ తగ్గించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కు సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ లక్ష్మీప్రసన్న, స్టేట్ మీడియా ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్, బొమ్మల దత్తు ,రొంగల గోపి శ్రీనివాస్ భగవాన్, రేలంగి శ్రీదేవి కోడూరు లక్ష్మీనారాయణ, అడబాల రామకృష్ణ ,నర్సిపల్లి హారిక , పరిమి రాధా ,మద్దిపాటి రజిని, కురగంటి సతీష్ ,యానాపు యేసు ,కాలేపు సత్య సాయిరాం, పొన్నాల లక్ష్మీ సంతోషి, రవి కిరణ్, వీరా వీరాంజనేయులు, బండి సత్యనారాయణ ,మోహిని రెడ్డమ్, తంగేళ్ల పద్మావతి ,ఎర్ర నాగదేవి ,వివిధ మండలాల అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# పాత ఇనుము, ప్లాస్టిక్ వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు సమావేశం



**చిలకలూరిపేట సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో ఉన్న పాత ఇనుప కొట్టు వ్యాపారులతో మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పీ.శ్రీహరిబాబు మాట్లాడుతూ పాత ఇనుము, ప్లాస్టిక్ సామానులు కొనుగోలు చేసే వ్యాపారులు నివాసాల చుట్టూ పక్కల షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదే విధముగా పాత సామానులు కొనుగోలు చేసి మున్సిపల్ కాల్వల పైన, కాల్వలు మురుగు తొలగించకుండా అడ్డుగా వెయ్యడం ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడం లాంటివి చేయొద్దని అన్నారు, ఎటువంటి వస్తువులైన మురుగు కాల్వలకు లోపల వైపున మాత్రమే వేసుకోవాలన్నారు, అంతేకాకుండా షాపుల చుట్టూత ఉన్న కాల్వల్లో వ్యర్థాలతో నింపిన యెడల జరిమానా విధించడం జరుగుతుందని వ్యాపారులకు హెచ్చరించారు, ముఖ్యంగా పాత ఇనుము మరియు ప్లాస్టిక్ కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తప్పని సరిగా తీసుకోని ట్రేడ్ లైసెన్స్ పొందిన వారు మున్సిపల్ కార్యాలయం నందు నమోదు చేసుకున్నట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే వివిధ సబ్సిడీ రుణాలు పొందేందుకు అర్హులు అవుతారని సూచనలు చేశారు. అంతేకాకుండా పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ప్లాస్టిక్ బాటిల్స్ ఏరుకొని షాపులలో విక్రయించే వారిని గుర్తించి వారికి గుర్తింపు కార్డులతో పాటుగా వారికి ఉచిత హెల్త్ కార్డులు వివిధ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని దీనికి మీ వంతగా మీ షాపుల పరిధిలో ప్లాస్టిక్ తదితర వస్తువులు విక్రయించడం చేసే వారిని అవగాహన కల్పించి ఆయా సచివాలయాల పరిధిలో వారు పేర్లు నమోదు చేయంచాలని పేర్కొన్నారు.. ఈ సమావేశంలో శానిటరీ ఇనస్పెక్టర్ లు సిహెచ్ రమణారావు, సునీత , సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, పాత ఇనుప కొట్టు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు ఆర్డీవోను సన్మానించిన చిన్నారెడ్డి దంపతులు.



**ఆత్మకూరు/ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్) నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండలం భీమవరం సొసైటీ అధ్యక్షులు ఎర్రమళ్ల చిన్నారెడ్డి మరియు వారి సతీమణి సుశీలమ్మ ఆత్మకూర్ రెవిన్యూ డివిజనల్ అధికారిని బుధవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది . వారిరువు మధ్య మర్రిపాడు మండల సమస్యల గురించి కూలంకషంగా మాట్లాడడం జరిగింది ఆర్డీవో మంచి మనసుతో మర్రిపాడు మండలంలో సమస్యలన్నీ ప్రత్యేక చొరవ తీసుకొని మీ మండల వాసులకి న్యాయం చేస్తానని మేడంగారు చెప్పడం జరిగింది.

## లోకమంతా శాంతి, సుభిక్షం కోసం కంబాల దంపతుల ఘన లక్ష్మీ గణపతి హోమం





**గోకవరం,సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆయన సతీమణి పద్మావతి దేవి గంగారత్నం ఆధ్వర్యంలో అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ సమ్ముఖంగా లక్ష్మీ గణపతి హోమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి, రైతు పొలాల్లో పంటలు బాగా పండాలి, అన్నదాతలు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, ప్రతి వర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలి అన్న సంకల్పంతో ప్రతినెలా లోక కళ్యాణార్థం ఈ హోమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నాము" అని పేర్కొన్నారు. అలాగే దేవిచౌక్ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట నియోజకవర్గాల్లో విశిష్టమైన సేవలను అందించే అవకాశం తమకు దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, స్థానిక భక్తులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని హోమాన్ని దర్శించుకున్నారు.

## ఏలేశ్వరం నగర్ పంచాయతీ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ శైలజ ప్రసాద్ బదిలీపై వెళుతున్న సందర్భంగా సన్మానం



**ఏలేశ్వరం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం ఈరోజు ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రభుత్వ ఆసుపత్రి సూపెరిడెంట్ దంతవైద్యులు డాక్టర్ ఆడబాల శైలజ ప్రసాద్ బదిలీ పై వెళ్ళు సందర్భం గా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఏలేశ్వరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శ్రీ శిడగం. వేంకటేశ్వర రావు సిహెచ్ సి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ జువ్విన. వీర్రాజు వీర రాఘవమ్మ దంపతులు కౌన్సిలర్లు సుంకర రాంబాబు సామంతుల సూర్య కుమార్ కో ఆప్షన్ సభ్యులు వాగు బలరాం పైలవిజయ్ .వైసిపి శ్రేణులు..పాల్గొన్నారు డాక్టర్.శైలజ . ఆసుపత్రి లో రోగులకు చేసిన సేవలను కొనియాడి.శాలువాలు.. పూలమాలలతో సత్కరించారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న రమేష్ డాక్టర్క్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

## వరికుంటపాడు లో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి



**(వరికుంటపాడు) సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** వరికుంటపాడు మండలం పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు మాచర్ల గురవయ్య , యాదగిరి హజరత్ కంచర్ల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహా యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు మాచర్ల గురవయ్య తో కలిసి గౌరవ అధ్యక్షులు యాదగిరి హజరత్, చిలకపాటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వర్లు,ట్రెజరర్ యాదగిరి ప్రసాద్, మహేంద్ర, కృష్ణ, జనరల్ సెక్రటరీ యాదగిరి తిరుపాలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కాకునూరి వెంకటరామయ్య,రావెళ్ళ మహేష్, కొండయ్య, అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## కొండమొదలు పంచాయతీ కాలనీలో కొత్త రైస్ కార్డుల పంపిణీ



**రంపచోడవరం నియోజకవర్గం, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం కొండమొదలు పంచాయతీ పెద్దబీమ్ పల్లి-3 %=ఽ=% కాలనీలో నూతన రైస్ కార్డులు (స్మార్ట్ కార్డ్స్) పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేడుకలో కొత్త కార్డులు అందుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వం కాలంలో చిన్న చిన్న పనులకే వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వచ్చేది. మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం కూడా 5 వేల రూపాయలు ఇవ్వాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు నూతన రైస్ కార్డులు అందజేస్తోంది" అని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ు "ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా మరింత వేగం పొందుతాయని, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అడుగులు వేస్తోంది" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుండ్ల సాయిరాం రెడ్డి, నడిపూడి భాను శంకర్ రెడ్డి, కుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, అలాగే %ఎ=ా% విగ్నేశ్వరరావు, సచివాలయం సిబ్బంది %ణూ% వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గెలుపు, ఓటములు సహజమే...

నూతన ఉపరాష్ట్రపతికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల....




**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం మంగళవారం నాడు జరిగిన ఎన్నికలో అభ్యర్థి సీపీ రాధాకృష్ణ విజయం సాధించడం పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నూతన ఉపరాష్ట్రపతికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భారత కూటమిలో ప్రతిపక్ష పార్టీలు తమ ఐక్యతను ప్రదర్శించాయని చెప్పారు. ఎన్నికలు వస్తూనే ఉంటాయి, విజయాలు, ఓటములు అంతిమ ఎజెండా కాదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడడం కోసం ఈ దేశ ప్రజలు వినడానికి ఓ స్వరం, ఓటు వేయడానికి ఓ స్వరం ఉండేలా చూసుకోవడం ఎజెండా అవుతుందని వివరించారు. అన్ని రాజకీయ పార్టీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి చర్చలు జరపడానికి తమ వంతు ప్రయత్నం చేశామని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అపారమైన మద్దతు లభించిందని అన్నారు. నేడు పాలన కారణంగా కొంతమంది సభ్యులు ఓటు వేసి ఉండకపోవచ్చునని చెప్పారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు ఆయనకు అఖండ స్పందన వచ్చిందని అన్నారు. సంఖ్యాపరంగా ఇండియా కూటమి వెనక ఉన్నప్పటికీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారం చేస్తూ, ఎన్డీఏ కూటమికి ముచ్చెమటలు పట్టించారని తెలిపారు. నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సిపి రాధాకృష్ణన్ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు....

## కనకదుర్గమాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం...



**చండూర్ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చండూరు మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 7వ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు 22.09.2025న ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా ఈరోజు ఉదయం 10 గంటలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమములో గ్రామస్థులు పుర ప్రముకులు అందరూ పాల్గొన్నారు...

## చిట్యాల MRO కార్యాలయాన్ని తనిఖీ చేసిన : జిల్లా కలెక్టర్



**నల్గొండ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా, చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ "ఇలా త్రిపాఠి". జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వచ్చిన దరఖాస్తులు, పిఓబి భూములకు సంబంధించిన కేసులను పరిశీలన..

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు..



**చండూరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని చండూరులోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో సామాజిక కార్యకర్త భూతరాజు మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడారని మురళి కొనియాడారు. ఐలమ్మ బాటలో యువత ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము గణేశ్, భూతరాజు పెంటయ్య, పగిళ్ళ రమేశ్, శివ, గుడిసె విజయ్,సంకోజు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి.



**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కుమ్మర్లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా అభివృద్ధి చెందినప్పుడే, సమాజం అభివృద్ధి చెందుతుందని కుమ్మర సంఘం మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జీవికపల్లి సత్యనారాయణ లో అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ముగ్గలను కొండ గ్రామ కుమ్మర సంఘం సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక సహాయ సహకారాలు అందించాలని కోరారు. పూర్వీకులు మట్టి చక్రం మీద చెమటోడ్చి కుటుంబాలను నిలబెట్టిన ఘనత వారికే ఉందని అన్నారు. వృత్తి జీవనాధారం కాకుండా మన సంస్కృతికి ప్రతీక, కాలం మారిన కుమ్మర్ల విలువలు ఏమాత్రం తగ్గలేదని చెప్పారు. కుమ్మర్ల ఐక్యత ఎప్పటికీ తగ్గకుండా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు నూతన అధ్యక్షులుగా కట్కూరి బాలస్వామి, ఉపాధ్యక్షులుగా రాములు, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగాధరి సత్తయ్య, పరమేశ్వర్, నిడికొండ ఆంజనేయులు, గంగాధరి కిరణ్ కుమార్, కట్కూరి బిక్షపతి, తిగుళ్ల బాలయ్య, కట్కూరి ఎల్లయ్య, చిన్న యాదగిరి, కట్కూరి నరసయ్య, సత్యనారాయణ, పెద్ద బాలరాజు, చిన్న బాలయ్య, ఇస్తారి, స్వామి, నరేష్, కొలనుకొండ కుమ్మర సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

## ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్....





**భువనగిరి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బుధవారం నాడు అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్షులు గా సుద్దులం సునీల్ మాట్లాడుతూ అంబేద్కర్ సిద్ధాంతాల్ని ముందుకి తీసుకువెళ్లడం లక్ష్యంగా పనిచేస్తానని చెప్పడం జరిగింది బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతమే మన లక్ష్యమని నూతన కమిటీకి తెలిపారు ఇప్పుడున్న సమాజంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతం ఎంతో అవసరమని రాజకీయపరంగా గాని మనిషి జీవితంలో గాని మనం బాబాసాహెబ్ ఆశయాన్ని నిలబెట్టాలని నూతన కమిటీ సభ్యులకు తెలిపారు ఉపాధ్యక్షులు గా పతాని రంజిత్, గట్టు శ్రావణ్ ప్రధాన కార్యదర్శి మద్దూరి భాస్కర్ కార్యనిర్వాహణ అధ్యక్షులు గంట ప్రమోద్, బుక్క రవి( అలియాస్ డిఎస్ ) ప్రచార కార్యదర్శి దుమ్మాల రాజు మండల సలహాదారుడు విగ్నేష్ మండల సభ్యులుగా జిల్లా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ అభిమానులు యువజన సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్....



152 ఓట్ల మెజార్టీతో విజయం....

**హైదరాబాద్ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఉప రాష్ట్రపతి పదవీ కోసం మంగళవారం నాడు జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయన దేశ 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. ఇండియా కూటమి తరఫున పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆయనకు 300 ఓట్లు మాత్రమే రావడంతో సిపి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి ఎన్నికయ్యారు. ఆయన దేశ 17వ ఉపరాష్ట్రపతిగా పదవి చేపట్టనున్నారు. ఉప రాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికలలో ఎండి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ 452 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. మొత్తం 782 మంది ఎంపీలు ఉండగా 14 మంది ఓటింగ్కు దూరంగా ఉన్నారు. 767 ఓట్లు పోల్ కాగా 15 ఓట్లు చెల్లనిగా గుర్తించారు. ఉపరాష్ట్రపతి గా రాధాకృష్ణన్ గెలుపొందినట్లు రాజ్యసభ కార్యదర్శి అధికారికంగా ప్రకటించారు....

## కురుమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘన నివాళులు



**పాలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** వీరనారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ విగ్రహానికి కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ చూపిన తెగువను యావత్ తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. ఆమె చూపిన మార్గంలో నేటి యువత ముందుకు సాగి, తెలంగాణ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, నాయకులు పత్తి వెంకటేష్, కొన్ని మల్లేష్, జెట్ట సిద్దులు, బుడిగె సిద్ధులు, చిమ్మి శివమల్లు, తదితరులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐలమ్మకు నివాళులు



**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె స్మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబ్, విస్నూర్ రామచంద్రారెడ్డి గుండాల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. తన పంటలను కాపాడుకోవడం కోసం విష్ణూర్ దొర గుండాలకు ఎదుర్కొడ్డి, కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేతబట్టి సివంగిలా విష్ణు రామచంద్రారెడ్డి గూండాలను తరిమికొట్టిన వీరనారి అని ఈ సందర్భంగా ఆమె పోరాటాలను గుర్తు చేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని గొప్ప మలుపు తిప్పడంలో ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదిగా అభివర్ణించారు. ఆమె చూపిన తెగువను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జిల్లా ఆర్టిఏ మాజీ సభ్యులు పంతం కృష్ణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బేతి రాములు, మొర్తాల సునీత రమణారెడ్డి, నాయకులు గట్టు రాజు, చిమ్మి శివమల్లు, ఎండి గఫూర్, ఎండి ఫయాజ్, కాసుల శశి ప్రీతం, తదితరులు పాల్గొన్నారు....

## విద్యార్థులకు సైకిల్ పంపిణీ.





**నాంపల్లి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో సేవాస్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు వొంగూరు విజయ్ భాస్కర్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ వూరె సుగ్రీవ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గోళ్లపెల్లి రత్నాకర్ సహకారంతో దూర ప్రాంత గ్రామాల నుండి విద్యార్థులు, సౌకర్యవంతంగా పాఠశాలకు రావడానికి ఉచితంగా 1,30,000 %=o% విలువైన సైకిళ్లను పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయులు గురిజ మహేష్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామర భీమనపల్లికి సమీప గ్రామ ప్రాంతాల నుండి విద్యార్థులు కాలినడకన ఇబ్బంది పడుతూ పాఠశాలకు రావడాని సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు విజయ్ భాస్కర్ రెడ్డి గమనించి, విద్యార్థులు సౌకర్యవంతంగా ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యి తద్వారా,విద్యాభివృద్ధి సాధించడానికి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేయడం విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు మండల విద్యాధికారి మరియు దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్,మాట్లాడుతూ సమీప ప్రాంత గ్రామాల నుండి విద్యార్థులు పాఠశాలకు రావడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి ఉచితంగా సైకిళ్లు అందించి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు, విద్యాభివృద్ధి సాధించేటట్లు కృషి చేసిన సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు విజయ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ సుగ్రీవ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు,సంస్థ డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉచితంగా అందించిన సైకిళ్ళను ఉపయోగించుకొని ప్రతిరోజు పాఠశాలకు హాజరై,విద్యలో ప్రగతి సాధించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల విద్యాధికారి మరియు జిల్లా పరిషత్తు దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్టు శ్రీనివాస్, సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ గొల్లపెళ్ళి రత్నాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్త గురిజ మహేష్, ఉపాధ్యాయులు సంజీవరావు, సికిందర్, పరంజి, వెంకటయ్య, స్వరూప రాణి, నుస్రత్ నజ్నీన్, విద్యార్థులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



**చండూర్ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొరల పెత్తనాన్ని ఎదిరించిన దీశాలి ఐలమ్మ అని, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని వారు కొనియాడారు. పాలకుర్తి మండలంలో మల్లంపల్లి దొరల నుంచి భూములు కౌలుకు తీసుకొని పండించిన పంటలపై విస్నూర్ దేశ్ ముఖ్ కిరాయి గుండాలతో దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకునే క్రమంలో ఆంధ్ర మహా సభ కార్యకర్తలు ఐలమ్మ అండగా నిలిచారని, కిరాయి రౌడీలను తరిమికొట్టి పండించిన ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి తీసుకువచ్చారని ఆయన అన్నారు. పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యంతోపాటు 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారని ఆయన అన్నారు. ఐలమ్మ భూ పోరాట మొదలుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చివరి వరకు 4,000 మంది అమరులైనారని, మొత్తం పది లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిన చరిత్ర ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొమ్మరగోని నరసింహ,బిఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులుఈరటి శ్రీశైలం ( దేవరాజ్ ),గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, రజక సంఘం నాయకులు నాగిళ్ల లక్ష్మణ్, గ్రామ ప్రజలు బురకల యాదయ్య, ఓర్సు అంజయ్య, సోనాగోని అంజయ్య,సిలువేరు రాములు, కొప్పోలు వెంకన్న, నారపాక మల్లయ్య, నారపాక రాములు, కొత్తపల్లి వెంకన్న, బుచ్చమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## దొరలకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ వీరనారి ఐలమ్మ





**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు, రజాకార్లకు వ్యతిరేకంగా, భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తనదైన శైలిలో పోరాటం చేసిన విప్లవ వీరనారి చాకలి ఐలమ్మ అని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు వద్దేమాన్ బాలరాజ్ అన్నారు. చిట్యాల ఐలమ్మ 41 సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆమె స్మారక విగ్రహానికి రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సాయుధ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా చూపిన పోరాట తెగువ నేటి సమాజానికి ఆదర్శనీయమని అన్నారు. చాకలి ఐలమ్మ ఉద్యమస్ఫూర్తితో రజక వృత్తిదారులందరూ తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రజక వృత్తిదారులు వృత్తిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం అందడం లేదని అన్నారు. ప్రభుత్వం నుండి ప్రోత్సాహకం అందకపోవడంతో రజక కుటుంబాలు అత్యంత హీనస్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిదారులకు వడ్డీ లేని రుణాలను అందించి, వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి ప్రభుత్వ చేయూత అందించాలని డిమాండ్ చేశారు. గతంలో రెండు కోట్ల రూపాయలతో దోబీ ఘాట్ నిర్మాణం ప్రారంభించి, ప్రభుత్వం మరగానే ధోబి ఘాట్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం రజక వృత్తిదారులకు దోబీ ఘాటు నిర్మాణ పనులు అప్పగించాలని సూచించారు. గతంలో లాండ్రీ షాపులకు ఉచితంగా ఇచ్చిన 250 రూపాయల విద్యుత్ బిల్లులను అధికారికంగా మాఫీ చేయకపోవడంతో విద్యుత్ అధికారులు రజక వృత్తిదారులపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే లాండ్రీ షాపుల అక్కాయి పద్ద 250 రూపాయల బిల్లులను ప్రభుత్వం మాఫీ చేసి, రజక వృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుధక వృత్తిదారుల సంఘం నాయకులు ఆలేటి నరసింహ, నమిలే అయోధ్య, ఆలేటి ఎలేందర్, వద్దేమాన్ విప్లవ్, ఆలేటి మల్లేష్, రమేష్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణ.సీఎం రేవంత్ రెడ్డి కి. పాలాభిషేకం చేసిన. భవన నిర్మాణ కార్మికులు

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలో

సొసైటీ ప్రాంతం. లింగారెడ్డి పేట్ రోడ్డు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ.భవన నిర్మాణ రంగల.కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక.అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. కార్మికులు కార్మికుల ఇన్సూరెన్స్ ప్రమాద శాతం మరణించిన కార్మికునికి ఆరు లక్షల 30000 ఇచ్చేవారు అవి 10 లక్షలకు పెంచినారు అని గుర్తు చేశారు. సహజ మరణానికి లక్ష 30 వేల రూపాయలు ఇచ్చేది రెండు లక్షల రూపాయలు పెంచడం జరిగింది. అంగవైకల్ అయిన కార్మికునికి రెండు లక్షల 50 వేల నుండి ఐదు లక్షలు పెంచినందుకు కార్మికులను ఆదుకున్నది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు మా కోరికలు 55 సంవత్సరాలు దాటిన కార్మికునికి 5000 రూపాయలు పింఛను సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అన్నారు.60 సంవత్సరాలు దాటిన కార్మికునికి లేబర్ కార్డు తొలగిస్తుంది. శాశ్వతంగా పనిచేయాలని చెప్పి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాకు ఈఎస్ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అన్నారు. వెల్ఫేర్ బోర్డుకు గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు బోర్డుకు చైర్మన్ ఉన్నాడు, ఇప్పటికి 15 సంవత్సరాలు పూర్తయింది.కాబట్టి వెల్ఫేర్ బోర్డుకు చైర్మన్ నియమించాలన్నారు. మా రాష్ట్ర అధ్యక్షుని దరిపెల్లి చంద్ర అన్నను చైర్మన్ చేయాలని తెలంగాణ వ్యాప్తంగా భవన.నిర్మాణ రంగాల కార్మికులు కోరారు. లేబర్ కార్డు విషయంలో గాని.బెనిఫిట్ విషయంలో గాని. స్థానికంగా.వచ్చి అధికారులు.సర్వే చేసి. కష్టజీవులకు గుర్తించి. ఏ రంగానికి సంబంధించిన. శ్రమించే చెమట జీవులకు వారికి మాత్రమే. ఇవ్వాలన్నారు. బాన్సువాడ పరిధిలో.నకిలీ కార్డులు. నకిలీ. లబ్ధి. జోరుగా సాగుతుంది అన్నారు. ప్రభుత్వం. సర్వే చేసి. మధ్యవర్తులను. చట్టపరంగా. శిక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు మహామేస్త్రి. మర్లు సాయి బాబు.ప్రధాన కార్యదర్శి. కాంతారావు.కోశాధికారి. దుర్గా సింగ్ లక్ష్మణ్. దావీద్ గణేష్ ప్రచార కార్యదర్శిలు.కరీం. చందు. మాజీ అధ్యక్షులు. శ్యామ్ సలహాదారులు. పోచయ్య.రాజు.రామ్మోహన్రావు. సత్యనారాయణ.జయరాజ్.అంకం బాబు.మైపాల్ బాలయ్య. రవి. రఫిక్ జాన్. సైదా. కార్మికులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

అన్ని జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలి

తుంగతుర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దారుకు వినతి పత్రం అందించినుపలు జర్నలిస్టు సంఘాల నాయకులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

టీఎస్ జెఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పలు జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు.అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం చెప్పండి సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.తమ సమస్యలు పరిష్కరించే అంతవరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఓరుగంటి శ్రీనివాస్ విజయక్రాంతి, కొరివి సతీష్ యాదవ్ టి ఆర్ 9 న్యూస్, దుస్స చంద్రశేఖర్ నిజం చెబుతాం,షేక్ దస్తగిరి టుడే న్యూస్,ఇరుగు సైదులు విజన్ ఆంధ్ర,పల్లా సత్యనారాయణ సూర్య దినపత్రిక,సుభాష్ మన దీపం, కొమ్మ గాని సైదులు గౌడ్ స్టూడియో 18, యాతాకుల మధుసూదన్ సిరివెన్నెల,పోతురాజు వెంకన్న టైమ్స్ ఆఫ్ వార్త రామకృష్ణ ప్రజా ప్రతిభ రాము ప్రజాదర్బార్,కొండా రవి యంగ్ ఇండియా, యాకన్న గ్రేట్ తెలంగాణ ఎస్కే జానీ టీవీ 888 చింతకుంట్ల సైదులు ఆర్గాన్ న్యూస్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కలెక్టరేట్లో చాకలి ఐలమ్మ వర్ధంతి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఇలమ్మ వర్ధంతి కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎల్.బి. చందర్ గారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి వీనా గారు చాకలి ఇలమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ "చాకలి ఇలమ్మ గారు తెలంగాణ రైతాంగ పోరాటానికి చిహ్నం. దళిత%-%బహుజన సమాజానికి ఆమె ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. అలాగే జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ గారు, సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, నాగభూషణం, రాజయ్య , శ్రీకాంత్,నాగరాజు, రాజేశ్వర్, పవన్, అశ్వక్, సునీత, విజయ,జిల్లా అధికారులు , పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమ్గల్ పట్టణ కేంద్రంలో ఉరుములు మెరుపులతో కురుస్తున్న భారీ వర్షం



**ప్రతినిధి ముఖీద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలో బుధవారం నాడు సుమారు సమయం రెండు గంటల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి ఆ రోడ్డుపైన ప్రజలకు ఇబ్బందికరంగా మారింది గత వారం నుంచి వర్షాలు లేక వ్యవసాయ రైతులు వేసిన వరి పంట ఎండి పోతుందని బాధల ఉన్నప్పుడు దేవుడు కరుణించి వర్షం పడటం వలన భీంగల్ పట్టణ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు రైతులు 15 రోజుల క్రితం భారీ వర్షానికి వరి పంట నష్టం కలిగిందని కొందరు బాధల ఉన్నప్పుడు వేసిన వరి పంట ఎండిపోతుందని కొందరు రైతులు బాధపడుతున్నారు ఈరోజు కురుస్తున్న వర్షానికి రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు దేవుడు కరుణిస్తే అన్ని సాధ్యమే అని పలువురు చెప్పుకుంటున్నారు.

# నూతనంగా చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి నిర్మించాలి...

నిండిపోయిన రైల్వే బ్రిడ్జి లోని నీటిని తొలగించాలి...

డ్రైనేజీ నీరు అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లోకి ప్రవహిస్తుంది...

ఎమ్మెల్యే,కార్పొరేటర్ అవగాహన లోపాలే కారణం..

కోట్ల రూపాయలు గోల్మాల్ చేస్తున్న ఘనులు..

బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ డిమాండ్..






**రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కే. బి. రాజు. నియోజక వర్గ పరిధిలోని లింగంపల్లి. చందానగర్ వండర్ పాస్ బిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు, ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు, అనంతరం శివాజీ నగర్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర చాకలి ఐలమ్మ 45 వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు,అక్కడినుండి లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని చందానగర్ అండర్పాస్ రైల్వే శశికళ. అనిత. లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# సీఎం సభ ఏర్పాట్లపై పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో ఈనెల 15న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లును పరిశీలించి, పోలీసు అధికారులకు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ బుధవారం సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు మరియు వీఐపీ రాకపోకల మార్గాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, వి.ఐ.పి రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాల్లో సైన్ బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని, ప్రతి విభాగంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, , కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ , దేవునిపల్లి ఎస్సై తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ బహుమతులు ప్రధానం




**బొమ్మలరామారం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని నాగినేని పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తాజా మాజీ సర్పంచ్ బట్టూరి బీరప్ప బహుమతులను బుధవారం నాడు అందజేశారు. మొదటి ర్యాంకు సాధించిన బేతాళ దీపికకు ఐదువేల రూపాయలు, ద్వితీయ ర్యాంకు సాధించిన గుజ్జ ఉషకు 3000 రూపాయలు, తృతీయ ర్యాంకు సాధించిన నాయిని బాల మల్లికార్జున కు 2000 రూపాయల పారితోషకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేటప్పుడు ఏమీ తినకుండా వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వంతు సహాయంగా విద్యార్థులకు అల్పాహారం అందిస్తానని హామీ ఇచ్చారు. పరీక్ష కేంద్రాలకు సరైన సమయాలకు వెళ్లేందుకు తనవంతుగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూసుకుంటానని చెప్పారు. పాఠశాల విద్యార్థుల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తాజా మాజీ సర్పంచ్ బీరప్పను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపక బృందం, తాజా మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మోత్కుపల్లి మహేందర్, గంగరబోయిన ఉపేందర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## ఐలమ్మ పోరాటస్ఫూర్తితోనే రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి



**హైదరాబాద్ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నైజాం నవాబు, విస్నూర్ రామచంద్రారెడ్డి గుండాల దాడులకు వ్యతిరేకంగా నిలబడి, నైజాం నవాబ్ గుండాల దాడులను తిప్పికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఎంపీలతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

## గోదాం నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ చైతన్య....



**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మిస్తున్న గోదాం పనులను బుధవారం నాడు కాలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను నాణ్యత, ప్రమాణాలను పాటించి, త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని సూచించారు. నూతనంగా నిర్మించిన భవనాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనిభారీ ర్యాలీ





విద్యా శాఖ మంత్రి వెంటనే నియమించాలు .

ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే బకాయిలను విడుదల చేయాలి..

రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ విడుదల చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో వేలది మందితో కొత్త బస్టాండ్ నుండి నిజాంసా చౌరస్తా వరకుభారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9000 కోట్లపైగా విద్యార్థులకు రావలసిన బకాయిలు పెండింగ్లో ఉన్నాయని. అలాగే బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ కింద రావలసిన డబ్బులు కూడా పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నోసార్లు మంత్రులకు,ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన విడుదల చేస్తామని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు. స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండడం వలన కార్పొరేట్,ప్రయివేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారు. అలాగే విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం వల్ల విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కామారెడ్డి పర్యటన రాకముందే విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయలను విడుదల చేయాలని హెచ్చరించారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్బస్ ఖాన్, జిల్లా ఇన్చార్జి పెరుమాండ్ల బుల్లెట్ చక్రవర్తి, నాయకులు గడ్డం రవి, చిట్యాల లింగం, ప్రసాద్,రాజు, శివకుమార్,మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు...

# తెలంగాణ పౌరుషాన్ని చాటిన వీరనారి ఐలమ్మ....



సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులు...



**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నాటి నైజాం నవాబ్, విస్నూర్ రామచంద్రారెడ్డి గుండాల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయిధ రైతాంగ పోరాటంలో ప్రజల పక్షాన నిలబడి, హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప పోరాటం అని సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. మంగళవారం నాడు చాకలి ఐలమ్మ 4వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక విగ్రహానికి సిపిఎం, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ లు మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడమే ఐలమ్మకు మనం అర్పించే నిజమైన నివాళు లు అని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు ముమ్మాటికి కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి హిందూ, ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను మరుగున పడేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అబద్దాలను నిజం అని నమ్మించడంలో బిజెపి పార్టీకి వెన్నతో పెట్టిన విద్యగా అభివర్ణించారు. చిట్యాల ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని, ఆమె నిజాం రాజుపాలెంలో విస్నూర్ దేశ్ ముఖ్, రామచంద్రారెడ్డి హిందూ హిందూ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ఐలమ్మ తన భూమి రక్షణ కోసం, పంటలను దక్కించుకునేందుకు సమరశీలంగా పోరాడి పంటను దక్కించుకుందని గుర్తు చేశారు. కొండలరావు దగ్గర భూమిని కౌలుకు తీసుకొని, సాగు చేసుకుంటున్న ఐలమ్మ భూమిపై విస్నూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి కన్ను పడిందని అన్నారు. రామచంద్రారెడ్డి తన గుండాలను పంపి ఆమె పొలంలో పండిన పంటను కోసుకొని, తరలించడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో కమ్యూనిస్టు నాయకులు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో తిరుగుబాటు చేసి, రామచంద్రారెడ్డి గూండాలను తరిమికొట్టి, ఐలమ్మ పంటను కోసి, ఐలమ్మ నివాసానికి చేర్చారని వివరించారు. ఐలమ్మ ఇంటి నుండి ధాన్యాన్ని దొంగలించేందుకు రామచంద్రారెడ్డి గుండాలు మరోసారి ప్రయత్నించగా కమ్యూనిస్టులు వారిపై దాడి చేసి తరిమికొట్టి, ఐలమ్మ పంటకు రక్షణగా నిలబడిన విషయాన్ని వివరించారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, ఆయన అనుచరులను పోలీసులు అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేసి, నోట్లో మూత్రం పోయడం జరిగిందని తెలిపారు. ఐలమ్మ భర్తను, జైలుకి పంపిన ఆమె పోరాటం ఆపకుండా మరింత ఉదృతం చేసిందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి హిందూ, ముస్లింల గొడవ కాదని స్పష్టం చేశారు. నైజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం బందగి, సోయాబుల్లా ఖాన్, తురుంఖాన్ లాంటి ఎందరో నేతలను నాటి నైజాం నవాబులు మట్టుపెట్టారని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం తేడా లేకుండా భూస్వామ్య గుండాలు, నైజాం నవాబు, ప్రైవేటు సైన్యాలు 4000 మందిని హత్య చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజలపై 23 రకాల పన్నులు వేసి, చిత్రహింసలకు గురిచేసి వసూలు చేసేవారని అన్నారు. మహిళలపై మానభంగాలు, రాజాకార్ల దోపిడీ, చిత్రహింసలకు వ్యతిరేకంగా బాంచన్ నీ కాల్మొక్త అనే మట్టి మనుషులను బంధువులు పట్టించి, సాయుధ సాయుధ పోరాటానికి మతం రంగు పూలమడం మతోన్మాదులకు మంచిది కాదని హెచ్చరించారు. 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను ఏర్పర్చి, పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేష్, మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, చెన్న రాజేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, మోరిగాడి లక్ష్మణ్, ఎండి మతిన్, ఎండి ఖలీల్, మొరిగాడి అశోక్, కందుల నాగరాజు, బర్ల సిద్దులు, ఘనగాని కిష్టయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి గ్యార అశోక్, రైతు సంఘం మండల కార్యదర్శి పిక్క గణేష్, నాయకులు చౌడబోయిన అంజయ్య, దండు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి..

సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 10 చాకలి ఐలమ్మ వర్ధంతి నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్ బుధవారం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరల జమీందారులు జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధాను యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల కండగా నిలబడ్డారని అన్నారు. పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాగిరి రద్దు చేయబడిందని అన్నారు. జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు. ఇలాంటి మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు ముగ్దీమ్ మొయిద్దిన్, సోయబుల్లా ఖాన్,షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈ చరిత్రను జరపాలని చూస్తే సూర్యునిపై ఉమ్మేసినట్టేనని అన్నారు. ఈనెల పది నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ ,కొత్త నరసింహులు ,ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గో బ్యాక్....

భారత్లో పర్యటించే నైతిక హక్కు ఇజ్రాయిల్ కు లేదు....




**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పాలస్తిన ప్రజలపై మరణ కాండము కొనసాగిస్తున్న ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మొట్రిక్ గో బ్యాక్ అంటూ బుధవారం నాడు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దుర్మార్గపు దాడులు కొనసాగిస్తూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ అగర్ పేరుతో ఆదివాసీలను, మావోయిస్టులుగా ముద్ర వేసి కాల్చి చంపడం ఒకే విధానమని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద అండతో ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై, పాలస్తీనా భూభాగం పై కొనసాగిస్తున్న దారుణాలను, తీవ్ర మారణకాండను, అమ్మానుసత్వం వలన లక్షలాది మంది ప్రజలు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

ఐలమ్మ జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**సూర్యాపేట, సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిజం నిరంకుషత్వ పాలనలో దొరల గడీలకు ఎదురొ డ్డి పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్ర బోయిన సైదులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాడు నిజాం రాజుల పాలనలో తాను సాగుచేసిన భూమిలో పండిన కొద్ది పంటను దొరలు ఎత్తు కెళుతుంటే వారికి ఎదురు తిరిగి పోరాడి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మది ప్రముఖమైన పాత్ర అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు భావితరాలకు ఆమె పోరాట పటిమను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాకలి ఐలమ్మ తెగువతో ఆమె చూపిన బాటలో బిసి లు తమ హక్కుల సాధన కోసం ఐక్యమై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగడమే మనం ఆమెకు ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో భై రోజు మధనాచారి కక్కిరేణి నాగేంద్రబాబు కొమ్ము నాగయ్య కూరాకుల శ్యామ్ ముత్యం నాగేంద్రబాబు దారమళ్ళ శ్యామ్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మారుతి కార్ల ధరలు మరింత పైకి

**4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ**




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.

## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!



బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్టర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.

## కంకణాల రాజేశ్వర్ ను సన్మానించిన ఆర్మూర్ రూరల్ సి.ఐ. కర్నే శ్రీధర్ రెడ్డి





**ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాఖ్యాత, ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ ను ఆర్మూర్ రూరల్ సి.ఐ. కర్నే శ్రీధర్ రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. తొగర్ల సురేష్ రాసిన “అమ్మాయి మదిలో” (నవలిక) గ్రంథావిష్కరణ మహోత్సవ సభ ముప్కాల్ జీఎన్ఆర్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ రూరల్ సి.ఐ. కర్నే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కవులను గౌరవించి సత్కరించి ఆదరించాలని అన్నారు. కార్యక్రమంలో కంకణాల రాజేశ్వర్ వ్యాఖ్యానించారు. గుర్రం జాషువా రాసిన రాజు కవి పద్యాన్ని వినిపించి రాజు కవికి గల వ్యత్యాసాన్ని గ్రంథావిష్కరణ సభలో కంకణాల రాజేశ్వర్ వివరించారు. కార్యక్రమంలో అమ్మాయి మదిలో గ్రంథకర్త తొగర్ల సురేష్, డాక్టర్ ఒంటెద్దు ఉమామహేశ్వర్ రెడ్డి, ముప్కాల్ ఎస్సై రజనీకాంత్, డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాష్, సీనియర్ జర్నలిస్టు, బాల్కొండ చరిత్ర గ్రంథ రచయిత, ప్రముఖ చరిత్ర పరిశోధకులు బ్రహ్మరౌతు నర్సింగ్ రావు, ప్రముఖ కవులు మార్క కనకయ్య గౌడ్, దారం గంగాధర్, కేశపురం సుమన్, ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామ పరిరక్షణ సమితి సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ ముప్కాల్, బాల్కొండ సభ్యులు చాకులింగం, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెనిద్ర, ఉదయం కాలినడక కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల...

























**మోటకొండూర్ సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని వర్టూరు గ్రామంలో పల్లెనిద్రకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. పల్లె నిద్ర కార్యక్రమానికి వట్టూరు గ్రామానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి, డప్పు, డోల్ వాయిద్యాలు, కోలాటాలతో స్వాగతం పలికారు. పల్లె నిద్రలో భాగంగా గతంలో కేసీఆర్ పల్లె నిద్ర పేరుతో ఆడెపు యాదమ్మ - యాదయ్య, సుదర్శన్ కుటుంబాన్ని మరిచిపోయి వదిలేసిన ఆ దళిత కుటుంబానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భరోసాగా నిలిచి ఆ కుటుంబ ఇల్లును సందర్శించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. దళితవాడలో పల్లెనిద్రలో భాగంగా ఆ కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, అక్కడే బస చేసి ఉదయం కాలినడకలో భాగంగా గ్రామంలోని పచ్చటి పొలాల్లో నడుస్తూ, బావిబోరు వద్ద స్నానం చేశారు. అనంతరం గ్రామంలోని దళిత వాడలో సుమారు25 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, ఇంటి నిర్మాణం కోసం ఇళ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్...











**ఆలేరు సెప్టెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన సుంకరి అనుసుయా గోపాల్ లు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ ప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఆ ఇంటి ఆడపడుచులు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం నూతన గృహంలో ప్రత్యేక పూజలు చేసి వంటింట్లో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బీర్ల ఐలయ్య ఇచ్చిన మాట ప్రకారం వారికి పట్టుబట్టలు పెట్టి, యాటపోతును అందజేశారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 అల్ట్రా మోటరోలా ఎడ్జ్ 50 నియో



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 అల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4-అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి. మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 అల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 అల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీం మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559